Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, అక్టోబరు 18, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## శబరిమల బంగారం కేసు.. ప్రధాన నిందితుడు అరెస్ట్

తిరువనంతపురం: శబరిమల ఆలయంలో విగ్రహాల బంగారం తాపడం విషయంలో ఇప్పటికే పలు ట్విస్టులు చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో తాజాగా ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం కోర్టు ముందు ఉన్నికృష్ణన్‌ను హాజరుపరచనున్నారు. కాగా, బెంగళూరుకు చెందిన వ్యాపారవేత్త ఉన్నికృష్ణన్ పొట్టిని ఆయన ఇంట్లో (పులిమత్‌లో) అదుపులోకి తీసుకున్నట్లు (సిట్) అధికారులు తెలిపారు. అనంతరం, తిరువనంతపురంలోని క్రైమ్ బ్రాంచ్ కార్యాలయంలో విచారించారని సిట్ వర్గాలు తెలిపాయి. శుక్రవారం మధ్యాహ్నం కోర్టు ముందు ఆయన్ను హాజరుపరచనున్నారు. తదుపరి విచారణ కోసం సిట్ ఆయన్ను కస్టడీకి కోరే అవకాశం ఉంది. మరోవైపు.. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అసిస్టెంట్ ఇంజనీర్ కె.సునీల్ కుమార్‌ను ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ గతంలో సస్పెండ్ చేశారు.

## నేడు బీసీ జేఏసీ రాష్ట్ర బంద్

### మద్దతు ప్రకటించిన అన్ని రాజకీయ పార్టీలు

### బంద్‌లో పాల్గొననున్న కుల సంఘాలు, ప్రజాసంఘాలు



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల సాధనలో భాగంగా శనివారం తెలంగాణ బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్రబంద్‌కు అన్ని రాజకీయపార్టీలు మద్దతు ప్రకటించాయి. రాష్ట్ర బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలంటూ పార్టీలు... వారి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇవ్వడం, ఆ దిశగా అసెంబ్లీలో చట్టాలు చేసి కేంద్రానికి పంపడం... మరోవైపు ఆర్డినెన్స్ జారీ చేసినా, గవర్నర్ ఆమోదించకపోవడం...చివరకు బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయగా... వాటిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. బీసీలకు కేవలం స్థానిక సంస్థల్లోనే కాకుండా విద్య, ఉద్యోగాలు, రాజకీయ రిజర్వేషన్లు కావాలనే డిమాండ్ పెరిగింది. ఈ మేరకు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమిస్తున్న బీసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. ఈనెల 12న బీసీ జేఏసీ ఏర్పాటైంది. ప్రజాజీవనాన్ని స్తంభింపజేసి బీసీల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసేందుకే రాష్ట్రబంద్ నిర్వహిస్తున్నట్టు జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ బంద్‌కు అన్ని వర్గాల మద్దతును కోరారు. బీసీ జేఏసీ నిర్ణయం మేరకు ఈనెల 18వ తేదీన రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన వెంటనే ప్రధాన రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించాయి. తాజాగా అధికార కాంగ్రెస్ పార్టీ సైతం మద్దతు ప్రకటించడంతోపాటు రాష్ట్ర బంద్‌లో పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను పాల్గొనాలని టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశించారు. మరోవైపు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సైతం క్షేత్రస్థాయిలోని నాయకత్వానికి బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చాయి. రాజకీయ పార్టీలతో పాటు రాష్ట్రంలోని ప్రజాసంఘాలన్నీ బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొనాలని నిర్ణయించాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న బంద్‌కు అన్ని పక్షాల మద్దతు లభించడం ఇదే తొలిసారి.



## కార్పొరేట్ చదివింపులు

### ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి దాతలు, కార్పొరేట్ల తోడ్పాటు తీసుకోవాలి

### విద్యాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### మౌలిక వసతుల కల్పనలో ఇదే సరైన మార్గమని వెల్లడి

### విదేశాల్లోని మెరుగైన విధానాలను అనుసరించాలని సూచన

### 'ఔటర్' పరిధిలో సౌకర్యాలు లేని స్కూళ్లన్నీ ప్రభుత్వ స్థలాల్లోకి మార్చాలని ఆదేశం

### నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు పైలట్ ప్రాజెక్టుగా కొత్త స్కూళ్ల నిర్మాణం

హైదరాబాద్: రాష్ట్రంలో పేదలకు మెరుగైన విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు వీలుగా సరికొత్త మార్గాలను అన్వేషించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపడాలని.. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వాటిని తీర్చిదిద్దాలని సూచించారు. ఇందులో భాగంగా స్కూళ్ల అభివృద్ధికి నిధులిచ్చే దాతలు, పూర్వ విద్యార్థుల తోడ్పాటు తీసుకోవాలని కోరారు. మౌలిక వసతుల కల్పనలో ఇది సరైన మార్గమని పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విద్యాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

## మావోయిస్టు విప్లవ చరిత్రలో అతిపెద్ద లొంగుబాటు

### పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న తదితరులు

### ఛత్తీస్‌గఢ్‌లో ఆశన్నతో సహా 210 మంది మావోయిస్టుల లొంగుబాటు

### వారిలో 111 మంది మహిళలు..

### బస్తర్ జిల్లాలోని జగ్‌దల్‌పూర్‌లో పోలీసుల సమక్షంలో కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం: దేశ సాయుధ విప్లవ చరిత్రలోకెల్లా మావోయిస్టుల అతిపెద్ద లొంగుబాటు ఛత్తీస్‌గఢ్‌లో నమోదైంది. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న సహా 210 మంది మావోయిస్టులు శుక్రవారం లాంఛనంగా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారిలో 111 మంది మహిళలు, 99 మంది పురుషులు ఉన్నారు. వారందరిపై కలిపి రూ. 9.18 కోట్ల రివార్డు ఉంది. హోదా పరంగా చూస్తే లొంగిపోయిన మావోయిస్టుల్లో ఒక కేంద్ర కమిటీ సభ్యుడు, నలుగురు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, ఒక రీజనల్ కమిటీ సభ్యుడు, 21 మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 61 మంది ఏరియా కమిటీ సభ్యులు, 22 మంది పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ సభ్యులతోపాటు 98 మంది పార్టీ సభ్యులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా 19 ఏకే%-%47లు, 17 ఎస్ఎల్ఆర్‌లు, 23 ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఇన్సాస్ లైట్ మెషీన్ గన్, 36 (.303 రకం) రైఫిళ్లు, 11 బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు, నాలుగు కార్బైన్లు తదితర ఆయుధాలను అప్పగించారు. బస్తర్ జిల్లా కేంద్రమైన జగ్‌దల్‌పూర్‌లోని పోలీస్ లైన్‌లో ఉన్నతాధికారుల సమక్షంలో 'పున మార్గ్'పేరిట ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయి, హోంమంత్రి విజయ్‌శర్మ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఆయుధాలు అప్పగించి లొంగిపోయిన మావోయిస్టులకు స్థానికంగా ఉన్న మాంజీ చాల్కి తెగకు చెందిన నాయకులు గులాబీ పూలు అందించి జనజీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. ఆ తర్వాత వారికి దేశ రాజ్యాంగ ప్రతులు అందచేశారు. ఈ సందర్భంగా సీఎం విష్ణుదేవ్ సాయి మాట్లాడుతూ సాయుధ పోరాటాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో

(మిగతా 2వ పేజీలో)

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు? ::: హైకోర్టు



## 'రాష్ట్ర క్యాబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరి తయారైంది' ::: మాజీ మంత్రి హరీష్ రావు





## ఆ రోజు ఎంతో దూరంలో లేదు ::: ప్రధాని మోదీ

### దేశంలో మావోయిస్టు ఉగ్రవాదం ఐ తుది దశలో ఉందన్న ప్రధాని మోదీ

### మావోయిజం నుంచి దేశానికి విముక్తి కల్పిస్తా.. ఇది నా గ్యారెంటీ అన్న ప్రధాని

### గత 72 గంటల్లో ఏకంగా 303 మంది నక్సలైట్ల లొంగుబాటు

### ఒకప్పుడు 125 జిల్లాల్లో ఉంటే.. ఇప్పుడు 11 జిల్లాలకే పరిమితం

### గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై మోదీ విమర్శలు

న్యూఢిల్లీ : దేశంలో మావోయిస్టు ఉగ్రవాదం తుది దశలో ఉందని, ఈ పీడ నుంచి భారతదేశానికి త్వరలోనే పూర్తి విముక్తి కల్పిస్తానని (మిగతా 2వ పేజీలో)

## హైదరాబాద్‌లోని పలు ఫారెక్స్ సంస్థల్లో ఈడీ తనిఖీలు

### ఆర్బీఐ లైసెన్స్ లేకుండా సంస్థలను నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు

### ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫారెక్స్ సంస్థల్లో సోదాలు

### పలు సంస్థలు అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారాన్ని సాగిస్తున్నట్టు దర్యాప్తులో వెల్లడి



## ప్రజల్లోకి కవిత..

### అక్టోబర్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర'

### ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా రాష్ట్రవ్యాప్త పర్యటన

### ఆరు హామీల అమలు, బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రధానంగా దృష్టి

### నిరుద్యోగులు, రైతులు, మహిళల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. వచ్చే నెల 11న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు

### నియోజకవర్గంలోని కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం

### ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

### కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ




## హైదరాబాద్ టు శ్రీశైలం నాన్‌స్టాప్

### 147 కి.మీ. గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం

### రావిర్యాల నుంచి ఆమన్‌గల్ రోడ్డు దీనితో అనుసంధానం

### ఫ్యూచర్ సిటీలో భాగంగా 42 కి.మీ. రోడ్డు నిర్మించనున్న ప్రభుత్వం

### ఆమన్‌గల్ నుంచి మన్ననూరు వరకు 51 కి.మీ. ఎక్స్‌ప్రెస్ వే



వాయిస్ టుడే
శనివారం, అక్టోబరు 18, 2025

## హైదరాబాద్‌లోని పలు ఫారెక్స్ సంస్థల్లో ఈడీ తనిఖీలు

**ఆర్బీఐ లైసెన్స్ లేకుండా సంస్థలను నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు**

**ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫారెక్స్ సంస్థల్లో సోదాలు**

**పలు సంస్థలు అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారాన్ని సాగిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడి**



హైదరాబాద్ నగరంలోని పలు ఫారెక్స్ సంస్థలపై ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి లైసెన్స్ లేకుండానే ఈ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయనే ఫిర్యాదుల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫారెక్స్ సంస్థల్లో ఈడీ అధికారులు సోదాలు జరిపారు. గతంలో ఆర్బీఐ అధికారులు జరిపిన సోదాల్లో ఈ సంస్థల్లో అవకతవకలు వెలుగుచూడటంతో, ఈడీ కూడా తనిఖీలు చేపట్టింది. ఆర్బీఐ అనుమతులు లేకుండా, బోగస్ పత్రాలతో ఈ సంస్థలు నిర్వహిస్తున్నట్లు సోదాల్లో తేలింది. కొన్ని ఫారెక్స్ సంస్థలు అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారం చేస్తున్నట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. పలు సంస్థలు ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఈడీ పేర్కొంది. ఈ దాడుల్లో నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లతో పాటు రూ. 11.99 లక్షల నగదు, రూ. 26.77 లక్షల విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. వచ్చే నెల 11న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు

హైదరాబాద్: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు విచారణ జరిపింది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ చర్చించి చెప్పాలని హైకోర్టు పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు కాగా.. స్థానిక సంస్థల ఎన్నికలకు రీ నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ నెల 9 న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు జారీ చేయగా.. నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. నిన్న సుప్రీం కోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. నిన్ననే(అక్టోబర్ 16, గురువారం) రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. ఫ్రెష్ గా రిజర్వేషన్ లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుంది. రెండు వారాల సమయం కావాలంటూ కోర్టును స్టేట్ ఎలక్షన్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీంతో తదుపరి విచారణ రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

## 'రాష్ట్ర క్యాబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరి తయారైంది' ::: మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు సెటైర్లు వేశారు. మంత్రులు వారి పంచాయితీలు చెప్పుకోవడానికే క్యాబినేట్ మీటింగ్‌లు పెడుతున్నారని ఆరోపించారు. శుక్రవారం (అక్టోబర్ 17) తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. హరీష్ మాట్లాడుతూ.. 'మంత్రులు గ్రూపులుగా విడిపోయారు. దంఢుపాళ్యం ముఠాకంటే అధ్వాన్నంగా మారింది. మంత్రుల పంచాయితీ చెప్పుకోవడానికే క్యాబినెట్ మీటింగ్. కేసీఆర్ ఢిల్లీలో తిరిగి లోకల్ రిజర్వేషన్ల వాటా, నీళ్ల వాటాను సాధించారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి కమీషన్లు.కాంట్రాక్టుల వాటాల కోసం కొట్లాడుతున్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరిస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనతో అతితక్కువ ఇండస్ట్రీలు వచ్చాయి. టీఎస్ ఐపాస్ ఏర్పడిన తర్వాత పరిశ్రమల రాక సంఖ్య పెరిగింది. మా హయాంలో పారిశ్రామిక వేత్తలకు ప్రాధాన్యాత ఇచ్చాం. మీరు వ్యాపార వేత్తలకు తుపాకులు గురి పెడుతున్నారు. గన్ కల్చర్ తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కార్పొరేట్ చదివింపులు



సీఎం మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు తొలి దశలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో ఆట స్థలాలు, అవసరమైనన్ని తరగతి గదులతోపాటు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. స్థలం సమస్య వల్ల సౌకర్యాలలేమి ఎదుర్కొంటున్న పాఠశాలలను దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలాల్లోకి తరలించాలని ఆదేశించారు. విదేశాల్లో విద్యా వ్యవస్థల పరిశీలనకు టీచర్లను పంపే ప్రక్రియను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇతర దేశాల్లోని మెరుగైన విధానాలను అనుసరించాలని సూచించారు.

**నిధుల కొరత వల్ల..**

విద్యాశాఖలో తీసుకొస్తున్న సంస్కరణలు, జరుగుతున్న కృషిని అధికారులు సీఎంకు వివరించారు. అయితే నిధుల కొరత అభివృద్ధికి ఆటంకంగా మారుతోందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాలకు బడ్జెట్‌లో రూ. 500 కోట్లు కేటాయించినప్పటికీ ఇంతవరకు నిధులు మంజూ రు కాలేదని.. ముఖ్యంగా చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీకి రూ. 100 కోట్ల చొప్పున, మిగతా వర్సిటీలకు రూ. 35 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయింపులు చేసినా ఇప్పటికీ నిధులివ్వలేదని పేర్కొన్నారు. దీనివల్ల వర్సిటీల్లో కొత్త కార్యక్రమాలు చేపట్టే అవకాశం లేకుండా పోతోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం.. ప్రస్తుతానికి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటున్నందున కార్పొరేట్ సంస్థల ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద స్కూళ్లు, ఇతర విద్యా సంస్థలను అభివృద్ధి చేసుకోవాలని సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇందుకు తగ్గట్లుగా ప్రణాళికలు రూపొందించాలని ఆయన పేర్కొన్నట్లు అధికార వర్గాల సమాచారం.

**నర్సరీ స్కూళ్లపై దృష్టి**

నర్సరీ స్కూళ్ల ఏర్పాటుపై సీఎం సమీక్షిస్తూ వాటి ఏర్పాటు, ప్రజల్లో అవగాహన గురించి అధికారులను వివరాలు అడిగారు. నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు కొత్త స్కూళ్లను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు సరికొత్త రీతిలో బోధన జరిగేలా చూడాలన్నారు. ప్రైవేటు స్కూళ్లకు వెళ్ళకుండా పేద విద్యార్థులను ఆకర్షించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ అందించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ఇది అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన, పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. కాగా, ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ఉన్నత విద్యలో తీసుకొస్తున్న సంస్కరణలపై రూపొందించిన పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు.

# హైదరాబాద్ టు శ్రీశైలం నాన్ స్టాప్

**147 కి.మీ. గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం**

**రావిర్యాల నుంచి ఆమన్‌గల్ రోడ్డు దీనితో అనుసంధానం**

**ఫ్యూచర్ సిటీలో భాగంగా 42 కి.మీ. రోడ్డు నిర్మించనున్న ప్రభుత్వం**

**ఆమన్‌గల్ నుంచి మన్ననూరు వరకు 51 కి.మీ. ఎక్స్‌ప్రెస్ వే**

**మన్ననూరు నుంచి శ్రీశైలానికి 54 కి.మీ. మేర ఎలివేటెడ్ కారిడార్**

**కేంద్రం అనుమతి కోసం త్వరలోనే డీపీఆర్ సమర్పణ**




హైదరాబాద్: హైదరాబాద్ నుంచి శ్రీశైలం వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా నాన్ స్టాప్ ప్రయాణం వీలుకానుంది. 147 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ ఆమోదం తెలిపింది. రావిర్యాల నుంచి ఆమన్‌గల్, ఆమన్‌గల్ నుంచి మన్ననూరు వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించి అక్కడి నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. ఫ్యూచర్ సిటీలో భాగంగా ఇప్పటికే హెచ్ఎండీఏ నిర్మిస్తున్న రావిర్యాల (ఓఆర్ఆర్) నుంచి ఆమన్‌గల్ వరకు కొత్త రహదారిని ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారితో అనుసంధానించనున్నారు. ఆమన్‌గల్ నుంచి మన్ననూరు వరకు 52.2 కి.మీ. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే... మన్ననూరు నుంచి శ్రీశైలం 54 కి.మీ. మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం జరగనుంది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు రూ. 7,500 కోట్ల వ్యయ ప్రతిపాదనకు ఆమోదం తెలపడం తెలి సిందే. ఈ ఎలివేటెడ్ కారిడార్ కోసం కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సమర్పించనుంది.

**నిర్మాణ భారాన్ని తగ్గించుకోవడానికి..**

తుక్కుగూడ నుంచి దిండి వరకు 85.8 కి.మీ. మేర నాలుగు వరుసలుగా రహదారి విస్తరణ.. మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు 54 కి.మీ. వరకు ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయించింది. ఈ మేరకు దిండి నుంచి మన్ననూరు వరకు ఉన్న ప్రాంతాన్ని ఎన్‌హెచ్‌ఏఐకు బదిలీ చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. అయితే భూసేకరణ, ప్రస్తుతం రహదారి వెంబడి యుటిలిటీ షిఫ్టింగ్‌కు భారీ వ్యయం అవుతుండటంతో ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇప్పటికే ఫ్యూచర్ సిటీలో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని రావిర్యాల (ఓఆర్ఆర్ జంక్షన్) నుంచి ఆమన్‌గల్ వరకు 41.5 కి.మీ. వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మిస్తున్న ప్రభుత్వం.. ఇందుకోసం రోడ్లతోపాటు ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీలు, యుటిలిటీల వంటి అన్ని రకాల అవసరాల కోసం 100 మీటర్ల వరకు భూములను సమీకరిస్తోంది. రావిర్యాల నుంచి ఆమన్‌గల్ వరకు నిర్మించనున్న రోడ్డు ముగింపు తర్వాత అక్కడి నుంచే ఆమన్‌గల్-మన్ననూరు వరకు 52.2 కి.మీ. గ్రీన్‌ఫీల్డ్ రహదారిని విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఈ రహదారి అలైన్‌మెంట్‌కు కల్వకుర్తి బైపాస్‌లోని ప్రస్తుత ఎన్‌హెచ్-765, ఎన్‌హెచ్-167లను అనుసంధానించనుంది. ఈ కొత్త రహదారి పొడవు 11 కి.మీ. ఉంటుంది. దీని డీపీఆర్‌ను ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ అలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ (ఏఏసీ) ఆమోదం కోసం పంపింది.

# ప్రజల్లోకి కవిత...

**అక్టోబర్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర'**

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రభుత్వ హామీల అమలుపై దృష్టి సారించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర' చేపట్టనున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ యాత్ర ప్రారంభం కానున్నట్లు జాగృతి నాయకులు అధికారికంగా వెల్లడించారు. ఈ యాత్రకు సంబంధించిన కార్యాచరణపై చర్చించేందుకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా జాగృతి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి రాష్ట్ర నాయకులు కోల శ్రీనివాస్, నరేష్, అర్చన సేమపతి హాజరయ్యారు. యాత్రను విజయవంతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై జిల్లా ముఖ్య నాయకులతో వీరు సమీక్ష నిర్వహించారు. సామాజిక తెలంగాణ సాధన, బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో కవిత ప్రజల ముందుకు వెళ్లనున్నారని నాయకులు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ... నిరుద్యోగులు, రైతులు, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్యతో పాటు రాష్ట్ర స్థాయి నేతలు ముస్తఫా, రామకోటి, రాము యాదవ్, నవీన్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు విప్లవ చరిత్రలో అతిపెద్ద లొంగుబాటు

తాజా లొంగుబాట్లు కీలక మలుపుగా నిలుస్తాయన్నారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నట్లుగా 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని ఉద్ఘాటించారు. అంతకు ముందు అడవిని వీడి గురువారం రాత్రి జగ్‌దల్‌పూర్ చేరుకున్న మావోయిస్టులను ప్రత్యేక బస్సుల్లో పోలీస్‌లైన్ వరకు తీసుకొచ్చారు.

**మారిన పరిస్థితులతోనే....**

అనంతరం ఆశన్న మీడియాతో మాట్లాడుతూ మారిన పరిస్థితుల కారణంగానే లొంగిపోయామని చెప్పారు. ప్రస్తుతం విప్లవకారులకు అడవుల్లో ఆశ్రయం పొందే వీల్లేని పరిస్థితి నెలకొందని.. కానీ తమ సహచరులు ఇంకా అజ్ఞాతంలో ఉంటూ సాయుధ పోరాటం చేయాలనే దృక్పథంతో ఉన్నారని తెలిపారు. అందులో ఎవరైనా జనజీవన స్రవంతిలో కలవాలనుకుంటే ఫోన్‌లో తనను సంప్రదించాలని సూచించారు.

**అబూజ్‌మాడ్ ఖాళీ**

పోలీసు వర్గాల అంచనా ప్రకారం దేశంలో మావోయిస్టు ఉద్యమానికి దండకారణ్యం ప్రధాన స్థావరంగా ఉంది. ఇందులో ఛత్తీస్‌గఢ్%-%మహారాష్ట్ర సరిహద్దులోని అబూజ్‌మాడ్ అడవులు మావోయిస్టులకు పెట్టని కోటలా ఉండేవి. కానీ మల్లోజుల, ఆశన్న బృందాల లొంగుబాట్లతో అబూజ్‌మాడ్‌లో ఆ పార్టీ పట్టు కోల్పోయినట్టయింది. అయితే ఇప్పటికీ దట్టమైన అడవితోపాటు ఇంద్రావతి నేషనల్ పార్క్, తెలంగాణతో సరిహద్దు పంచుకుంటున్న దక్షిణ బస్తర్ డివిజన్లలో మావోయిస్టుల ప్రభావం ఉంది. ఆపరేషన్ కగార్ మొదలయ్యాక 477 మంది మావోయిస్టులు మృతిచెందగా 1,785 మంది అరెస్టయ్యారు. అలాగే 2,110 మంది మావోయిస్టులు లొంగిపోయారు.




## ఆ రోజు ఎంతో దూరంలో లేదు: ప్రధాని మోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇది తన వ్యక్తిగత గ్యారెంటీ అని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో ప్రధాని మాట్లాడుతూ.. దశాబ్దాలుగా దేశ అభివృద్ధికి మావోయిజం పెను శాపంగా మారిందని, ఎందరో పేద గిరిజనులు, రైతులు, గ్రామస్థుల ప్రాణాలను బలిగొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా మావోయిస్టుల ప్రాబల్యం గణనీయంగా తగ్గిపోయిందని, ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి శకం మొదలైందని మోదీ తెలిపారు. కేవలం 72 గంటల వ్యవధిలో 303 మంది నక్సలైట్లు లొంగుబాటు కావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. లొంగిపోయిన వారిలో కోటి రూపాయల వరకు రివార్డులు ఉన్న కీలక నేతలు కూడా ఉన్నారని, వారంతా ఇప్పుడు భారత రాజ్యాంగాన్ని విశ్వసించి జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధమయ్యారని వివరించారు. గత కాంగ్రెస్ హయాంలో 'అర్బన్ నక్సల్స్' మావోయిస్టుల ఘోరాలను కప్పిపుచ్చారని ప్రధాని ఆరోపించారు. ఇటీవల మావోయిస్టు బాధితులు ఢిల్లీకి వచ్చి తమ గోడును వినిపించుకోవడానికి ఏడు రోజుల పాటు ప్రయత్నించారని, కొందరు కాళ్లు, చేతులు కోల్పోయిన పేద రైతులు, గిరిజనులు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి తమ గొంతును ప్రజలకు చేర్చమని వేడుకున్నారని గుర్తుచేసుకున్నారు. 50 ఏళ్లుగా మావోయిస్టుల దాడుల వల్ల ఎన్నో మారుమూల ప్రాంతాల్లో పాఠశాలలు, ఆసుపత్రులు, కనీస మౌలిక సదుపాయాలు లేకుండా పోయాయని అన్నారు. ఒకప్పుడు దేశంలో 125 జిల్లాలు మావోయిస్టుల ప్రభావంతో సతమతమయ్యేవని, కానీ ఇప్పుడు ఆ సంఖ్య కేవలం 11 జిల్లాలకే పరిమితమైందని మోదీ వెల్లడించారు. వాటిలో కూడా అత్యంత తీవ్రంగా ప్రభావితమైనవి కేవలం మూడు జిల్లాలేనని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, భద్రతలను సమానంగా ముందుకు తీసుకెళుతోందని, ఒకప్పటి మావోయిస్టుల కంచుకోట బస్తర్‌లో గిరిజనులు ఇప్పుడు 'బస్తర్ ఒలింపిక్స్' నిర్వహిస్తుండటమే సాంస్కృతిక పునరుజ్జీవనానికి నిదర్శనమని చెప్పారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఈసారి దీపావళి భయం లేకుండా ప్రశాంతంగా జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. మావోయిస్టు ఉగ్రవాద రహిత భారతావని అతి సమీపంలోనే ఉందని, ఆ రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు బీసీలకు పిలుపు




బీసీ రిజర్వేషన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వతేదీన (శనివారం)జరుపతలపెట్టిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర సబ్బండ వర్గాలకు పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తామంటూ బీసీల ఓట్లు దండుకుని కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారన్నారు.కాంగ్రెస్ 140 ఏళ్ల చరిత్రంతా కూడా మోసపూరితం,ద్రోహపూరితం అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.ఉమ్మడి రాష్ట్రంలో అవకాశాలు ఉండి కూడా కాంగ్రెస్ పార్టీ ఏ బీసీ నాయకుడిని ముఖ్యమంత్రిని చేయకపోవడాన్ని ఆయన గుర్తు చేశారు.కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఆర్భాటంగా హామీలిచ్చి, మాయమాటలు చెప్పి బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు మొండి చెయ్యి చూపుతున్నారని కాంగ్రెస్ నేతల వైఖరిని ఆయన నిలదీశారు.పార్లమెంటులో చట్టం చేయడం, రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చడం ద్వారానే 42% రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా చెబుతూ వస్తున్నదన్నారు. మంత్రివర్గంలో సముచిత స్థానం ఇవ్వకుండా,ఇచ్చిన హామీ మేరకు వార్షిక బడ్జెట్ లో 20వేల కోట్లు కేటాయించకుండా, రిజర్వేషన్స్ పెంచకుండా కాంగ్రెస్ పాలకులు చేస్తున్న మోసాన్ని సబ్బండ వర్గాలు గుర్తించాయని ఎంపీ వద్దిరాజు చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో బీసీలకు అన్ని రంగాలలో సముచిత గౌరవం లభించిందన్నారు.తనతో పాటు మరో నలుగురు బీసీ నాయకులు కే.కేశవరావు,డీ.శ్రీనివాస్,బండా ప్రకాష్ ముదిరాజ్,బడుగుల లింగయ్య యాదవ్ లను పెద్దల సభ రాజ్యసభకు పంపి గౌరవించారని పేర్కొన్నారు.తెలంగాణ మొట్టమొదటి అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనాచారి, కౌన్సిల్ ఛైర్మన్ గా స్వామి గౌడ్, హైదరాబాద్ మహా నగరానికి మేయర్లుగా బొంతు రాంమోహన్, విజయలక్ష్మీలను నియమించడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.అలాగే,మహిళలతో పాటు బీసీలకు చట్టసభల్లో 33 శాతం చొప్పున రిజర్వేషన్స్ అమలు చేయాలని కోరుతూ కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేశారని ఆయన వివరించారు.రిజర్వేషన్స్ పెంచిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని,పార్టీల పరమైన రిజర్వేషన్లు బీసీలకు ఆమోదయోగ్యం కాదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఆయన తెలిపారు.రిజర్వేషన్స్ పెంపుదల విషయంలో కాంగ్రెస్ చేసిన, చేస్తున్న మోసాలను ఎండగడుతూ, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం జరుప తలపెట్టిన రాష్ట్ర బంద్ లో భాగస్వాములై విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు మున్నూరు కాపులతో పాటు సబ్బండ వర్గాలకు పిలుపు నిచ్చారు. ఈ బంద్ కు సంపూర్ణ సహకారం అందించాల్సిందిగా ఆర్టీసీ కార్మికులు,విద్యా సంస్థలు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, సినిమా టాకీసుల యాజమాన్యాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.




## యాంటీ డ్రగ్స్ ఫోరం కన్వీనర్‌గా మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి

నాచారం (వాయిస్ టుడే):నాచారంలో జేఏసీల ఆధ్వర్యంలో మరో కొత్త జేఏసీ ఆవిర్భవించింది. యువత ను మత్తు పదార్థాల నుండి రక్షించాలని ఉద్దేశం తో యాంటీ డ్రగ్స్ ఫోరం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ ఫోరం జేఏసీ కన్వీనర్‌గా మామిడాల సంతోష్ రెడ్డి ని జేఏసీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంతోష్ రెడ్డి భారత నేవీలో పనిచేసిన అనుభవం కలిగినవారు. దేశ సేవలో ఆయనకు ఉన్న అనుభవం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు యువతను సరైన దిశలో నడిపించేందుకు దోహదపడతాయని అందరూ అభిప్రాయపడ్డారు.సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించి, యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడమే ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం అని కన్వీనర్ సంతోష్ రెడ్డి తెలిపారు. నాచార పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పిస్తామని సంతోష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, ఇంటలిజెర్స్ ఫోరం కన్వీనర్ కనకమెడల రాంబాబు, ఆటో వ్యాన్ జేఏసీల కన్వీనర్ గడ్డం శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక జేఏసీ కన్వీనర్ బొడ్డు శివ, అద్వై ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి, ఎస్ ఎస్ ఎస్ యువసేన సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచంలో కొత్త ఆలోచనతో జీవిద్దాం కొత్త భావి భారతాన్ని నిర్మిద్దాం




హైద్రాబాద్ (వాయిస్ టుడే):వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ 12వ సమావేశం వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల మరియు వాత్సల్య ఫార్మసీ కళాశాలలో జరిగింది దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ Lead Today change Tomorrow అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ,

యువత కొత్త ఆలోచనలతో ముందుకు రండి భావి భారతాన్ని నిర్మించండి అని

మీ ఆలోచనలు సకారం చేసే ఇది ఒక చర్చవేదిక Young India young leadership కొత్త కొత్తగా ఆలోచించండి కొత్త ఆవిష్కరణ సృష్టించండి మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతాం అని అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ నీలోని కొత్త ఆలోచనలు నీ యొక్క ప్రగతికి సోపానాలు ప్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ ధరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగా ఆలోచించండి కొత్త తరాన్ని సురక్షించండి అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ కళాశాల అధ్యాపకులు మరియు వైస్ ప్రెసిడెంట్ అంభోజు మల్లేశం జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి సార్ ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్, జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ గాజుల వెంకటేష్ గౌడ్, శ్రవణ్ రెడ్డిగారు ,సంపత్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## గాజులరామారం పరిధిలో భవాని నగర్‌లో నూతన రోడ్ పనులను పరిశీలించిన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం పరిధిలో భవాని నగర్ లో నూతన రోడ్ పనులను పరిశీలిస్తు తగిన జాగర్తలు తెలుపుతున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈకార్యక్రమములో ప్రెసిడెంట్ గోపాలకృష్ణ , సెక్రటరీ ప్రతాప్ రెడ్డి , మని కుమార్ , శ్రీనివాస్ రావు , వెంకటేష్, శివ నారాయణ రాజు, సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.


# చందానగర్‌లో బిసి జేఏసీ ఆందోళన

**రిజర్వేషన్ల వ్యతిరేకులకు సద్బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ కు వినతి**

**'బంద్ ఫర్ జస్టిస్' ను విజయవంతం చేయాలని సబ్బండ వర్గాలకు బిసి జేఏసీ పిలుపు**




శేరిలింగంపల్లి, అక్టోబర్ 17(వాయిస్ టుడే): తెలంగాణలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శేరిలింగంపల్లి బిసి జెఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చందానగర్ లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్న వ్యతిరేక శక్తులకు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రాన్ని జేఏసీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కో చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, జేఏసీ నాయకులు తుడి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ లు మాట్లాడుతూ దేశంలో స్వతంత్రం వచ్చిన నాటినుంచి నేటి వరకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేవలం బిసి లకు మాత్రమే లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 18 వ తేదీన బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తలపెట్టిన తెలంగాణ బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కె సాయన్న ముదిరాజ్, బీసీ జేఏసీ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర సలహాదారులు కెపి రామ్ సగర, సగర సంఘం గ్రేటర్ అధ్యక్షుడు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక శ్రీనివాస్ సగర, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గంగాధర్ సగర, జేఏసీ నాయకులు జిల్ల గణేష్, సీతారాం సగర, రామకృష్ణ సగర, అశోక్ యాదవ్, నరసింహ, శంకర్ ముదిరాజ్, బాలరాజు సగర, నారాయణ రావు, శివశంకర్, ఆంజనేయులు సగర, చింతకింది రవీందర్ గౌడ్, కుమార్ యాదవ్, చెన్నం రాజు ముదిరాజ్, చందు సగర, శివ సగర, రాము, తిరుమలేష్, అడ్వకేట్ రమేష్, అంజమ్మ, మాధవి, బిక్షపతి, వెంకట నర్సింహా రావు, రమేష్ గౌడ్, రాజు ముదిరాజ్, మధుకుమార్, పెద్ద సంఖ్యలో బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.




## మాజీ మంత్రులు తన్నీరు, గంగుల తదితర నాయకులతో కలిసి ఎంపీ వద్దిరాజు విలేకరుల సమావేశం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే మాణిక్ రావు,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగయ్య తదితరులు హాజరయ్యారు.



## ఎంపీ వద్దిరాజును సత్కరించిన యువ కెరటాలు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను పలువురు యువకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్వీ నగర నాయకుడు యాద క్రాంతిపటేల్ ఆధ్వర్యాన శుక్రవారం విశాల్, ప్రశాంత్, రాజేష్,అభి ముదిరాజ్,వర్ధన్, సల్మాన్ రాజ్,కౌశల్,ధృవ్ తదితరులు ఎంపీ రవిచంద్రను కలిసి శాలువా కప్పి సన్మానించారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న బి ఆర్ఎస్

జూబ్లీహిల్స్ 17 అక్టోబర్ (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. ఉప ఎన్నికల ప్రచారం భాగంగా ఇంటింటి వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసి టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు గురించి ప్రజలకి వివరించారు.. ఈ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. ఎక్స్ ఎంపీ మల్కాజ్గిరి లక్ష్మారెడ్డి...క్రాంతి కిరణ్ ఇంచార్జ..జుపల్లి సత్యనారాయణ కేపిహెచ్బి కార్పొరేటర్... ఎర్రగడ్డ కంటెస్టెంట్ ఎమ్మెల్యే పల్లవి యాదవ్..అయేషా ఫాతిమా ( ఐషా వెల్ఫేర్ ట్రస్ట్ ప్రెసిడెంట్) ముసపెట్ మాజీ కార్పొరేటర్ శ్రవణ్.%తీ% ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు డి సంజీవ.. జనరల్ సెక్రటరీ షరీఫ్ కురేషి..వి చంద్రశేఖర్.. కళ్యాణి.. అర్చన.జులేఖ.. రజియా.. ఉష. శబాష్టిన్.. సయ్యద్ రసూల్.. జావీద్.. మహేబూబ్ కురేషి.. అర్షద్.. అంతర నాయకులు పాల్గొన్నారు.



## త్రివేణి పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు..

### వేడుకల్లో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డా .గొల్లపూడి వీరేంద్రచౌదరి

శేరిలింగంపల్లి, అక్టోబర్ 17(వాయిస్ టుడే): త్రివేణి పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థులకు "దియా మేకింగ్ ' పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని చదువుతో పాటూ అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరచాలని సూచించారు. దీపావళి పండుగ ఔన్నత్యాన్ని దాని విశిష్టతను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనితారావు విద్యార్థులకు వివరించారు. జీవితంలో మంచిచెడులు, చీకటి వెలుగుల గురించి అవగాహన కల్పించి మంచి ఎప్పటికైనా విజయాన్ని సాధిస్తుందని కార్యక్రమంలో పాల్గొన్ని పాఠశాల డైరెక్టర్ డా .గొల్లపూడి వీరేంద్రచౌదరి పేర్కొన్నారు.అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు టపాసులు పేల్చి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ వేడుకలలో సీఆర్ఓ సాయి నర్శింహారావు , ఏసీఆర్ఓ నరేష్ , క్యాంపస్ ఇంచార్జ్ శ్రీనివాస్ , ఉపాధ్యాయులు, విదార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊంజలి సేవోత్సవం

హైద్రాబాద్ (వాయిస్ టుడే):యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం నిర్వహించారు. పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. పెద్ద ఎత్తున మహిళలు ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.



## శ్రీ శ్రీ బ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన నిత్య అన్నదానం కార్యక్రమంలో ముఖ్యతిధిగా కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్17( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ లో శ్రీ శ్రీ బ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు మాలవిరమణ వరకు నిత్యఅన్నదానం కార్యక్రమం ఏనుగుల మాధవ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గోని అయ్యప్ప స్వాములకు, భక్తులకు వడ్డించారు. అనంతరం అరుణ్ గురుస్వామి అయ్యప్ప స్వాములకు, భక్తులకు భక్తి స్వామి వారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బుచ్చి రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా వార్షికోత్సవం

ఈ పోటీలను ఎస్.ఎస్.ఎమ్.సిఇ వ్యవస్థాపకులు.సుబీర్ ఖాన్ మరియు దీప్తి పొండ్యోలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ జిల్లాల నుండి 65 పాఠశాలలోని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ముఖ్య అతిథులుగా "రాజు సంగని" చైర్మన్ ఆఫ్ మాస్టర్ మైండ్ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ '%%. రామారావు ఇంటర్నేషనల్ మెడల్ విన్నర్ మరియు అథ్లెటిక్ కోచ్ భుక్యా జాన్సన్ నాయక్ ఇన్ఛాలీ ఆఫ్ %దీ=ా% పార్టీ ఖానాపూర్ నియోజక వర్గం మొహమ్మద్ కబీరు వైష్ణవి ఒలంపియాడ్ పాఠశాలల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజు సంగని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో కూడా ముందుకు రాణించాలి అని తెలిపారు. మొహమ్మద్ కబీర్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరకంగానే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తాయని తెలియజేశారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా అవసరమని తెలియజేశారు. ఈ పోటీలలో గెలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాజు సంగని.%ఎ% రామరావు మహమ్మద్ కబీర్, భుక్యా జాన్సన్ నాయక్ చేతుల మీదుగా మెడల్స్ మరియు ట్రోఫీ అందజేయడం జరుగుతుంది .




## AIYF నేతలపై గంజాయి సేవించిన బ్యాచ్ దాడి

నాచారం (వాయిస్ టుడే):గంజాయి సేవించి ద్విచక్ర వాహనాన్ని ఇష్టానుసారంగా నడుపుతున్న తీరును ప్రశ్నించినందుకు ఉప్పల్ మండలం, మల్లాపూర్ డివిజన్, మానిక్ చంద్ వద్ద అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, సురేష్ లపై విచక్షణారహితంగా రాళ్లతో దాడి చేసిన దుండగులు. మాధకద్రవ్యాలు గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేస్తున్న ఏఐవైఎఫ్ నేతలపై దాడి చేసి, గాయపరచడం దారుణమని, దాడిచేసిన దుండగులను వెంటనే పోలీసులు అరెస్టు చేసి, ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ డిమాండ్ చేశారు.



## యాదగిరి క్షేత్రంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు...

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట యాదగిరిగుట్ట, అక్టోబర్ 17 : యాదగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, డిసిసిబి మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సాంప్రదాయంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో శ్రీస్వామి అమ్మవార్లు దర్శించుకుని, వచ్చే నెల నవంబర్ 7వ, తేదీన గొంగిడి సునీత మహేందర్ రెడ్డిల రెండవ కుమార్తె హర్షిత వివాహం నిహాంత్ తో జరగనున్న నేపథ్యంలో శ్రీస్వామి వారి పాదాల వద్ద మొదటి పత్రికను పెట్టి పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారిని దర్శించుకున్న గొంగిడి దంపతులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా.. ప్రోటోకాల్ అధికారి రాజన్ బాబు శ్రీ స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్ ఉన్నారు..

# పార్టీలో పని చేసిన వారిని అధిష్టానం గుర్తిస్తుంది..
# అధిష్టాన నిర్ణయం మేరకే డిసిసి నియామకం

### – ఏఐసీసీ పరిశీలికలు ఒరిస్సా రాష్ట్ర మాజీ మంత్రి శరత్ రౌత్ పిసిసి అబ్జర్వర్ రఘునాథ్




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. ( వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంపిక సంబంధించి ఏఐసీసీ పరిశీలికలు ఒరిస్సా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శరత్ రౌత్ పిసిసి అబ్జర్వర్ రఘునాథ్ విచ్చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు శరత్ రౌత్ మాట్లాడుతూ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచన మేరకు ప్రజాస్వామ్య రీతిలో భారతదేశ వ్యాప్తంగా జిల్లా అధ్యక్షులు నియమాకం,గ్రామస్థాయి కాంగ్రెస్ కార్యకర్త నుండి ప్రజాసంఘాల నుంచి ప్రజల్లో మమేకమైన కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయత పార్టీ పట్ల,క్రమశిక్షణగా ఉన్న వ్యక్తులను నియమించడం కోసం ప్రజాస్వామ్య రీతిలో ఈ ఒక్క ఎన్నిక ప్రక్రియ,జరుగుతుందని బ్లాక్ లెవెల్లో నియోజవర్గ స్థాయిలోలి సమావేశాలు ఏర్పాటు చేయించి ప్రతి ఒక్కరి అభిప్రాయాలను తీసుకొని ముఖ్యంగా ప్రజాసంఘాలను కుల సంఘాలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్ సేవాదళ్ మహిళా కాంగ్రెస్ ఎస్సి సెల్ బిసి సెల్ నాయకులతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సలాలు సూచనలు అభిప్రాయాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అధిష్టానానికి ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రతి జిల్లా నుండి ఆరు పేర్లను అధిష్టానానికి అందజేస్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం.. ఉప్పల్‌లో సమావేశం

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మంద ముళ్ల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులారా..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీల నియామకం ప్రక్రియ చేపట్టింది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,మన ప్రియతమ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షుల నియామకాలు జరుగుతున్నాయని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మంద ముళ్ల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. నేడు శిల్పారామం దగ్గర, ఉప్పల్ భగాయత్ లో శ్రీ రస్తు కన్వేన్షన్ లో ఉదయం 11 గంటలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం మన ఉప్పల్ నియోజకవర్గంలోని పార్టీ నాయకుల అభిప్రాయాలను సైతం స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ గా డా. అంజలి నింబాల్కర్ రానున్నారు. అందుకుగాను ఉప్పల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల నిలుపుదల బంద్‌ను విజయవంతం చేయండి

### – భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయే బీసీ రిజర్వేషన్లను అమలు కోసం బీసీ సంఘాలు బంద్ కు రాష్ట్రవ్యాప్తంగా బంద్కు పిలుపునిచ్చిన విషయము విధితమే. కాగా ఈ బందును విజయవంతం చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో తీర్మానం చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే ప్రతిపక్ష పార్టీలు, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం సబబు కాదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ.. ఏఐసీసీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు బీసీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారన్నారు. ఆయా రాజకీయ పార్టీలు బిజెపి,టీఆర్ఎస్, ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్నారని, ఇది వారికి తగదని ఆయన అన్నారు. ఈ బందులో భాగంగా భువనగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమాన సంఘాలు ఈ బంద్ లో పాల్గోని బందును విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కుంభం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

## బీసీ రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు

### ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక సంస్థల్లో పాటు చట్ట సభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి వెంటనే తెలంగాణ గవర్నర్ బీసీ బిల్లును ఆమోదించాలిని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేసి తొమ్మిది షెడ్యూల్లో బిసి బిల్లు చేర్చి బీసీ బిల్లులకు చట్టబద్ధత చేసి ఉభయ సభలో ఆమోదించాలన్నారు. అక్టోబర్ 18 న బీసీలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్రం నందు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కొత్తపల్లి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో, పాపారావు ఆదివాసి సంఘం అధ్యక్షులు, రమేష్, రాజు, చరణ్, అరుణ్, శివాజీ, రమేష్, నవీన్, శ్రీనివాస్, ప్రశాంత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి పుణ్యక్షేత్రంలో ఘనంగా ఊంజలి సేవోత్సవం

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం నిర్వహించారు. పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. పెద్ద ఎత్తున మహిళలు ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.



## న్యూఢిల్లీ స్టాండింగ్ కమిటీ (హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్) సమావేశం

### పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి):– ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన న్యూఢిల్లీలో జరిగిన పార్లమెంటు స్టాండింగ్ కమిటీ (హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్) సమావేశంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం "భారతదేశంలో పట్టణ ప్రాంతాలను నిర్వచించే జనగణన ప్రమాణాల పునఃసమీక్ష" ( రివిస్టింగ్ సెన్సెస్ క్రిట్ ఏరియా ఫర్ డిఫైనింగ్ అర్బన్ ఏరియా ఇన్ ఇండియా) అంశంపై జరిగింది. సమావేశానికి హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ శాఖ కార్యదర్శి, అదనపు కార్యదర్శులు మరియు సంయుక్త కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సమావేశంలో "పట్టణ" నిర్వచనానికి సంబంధించిన అంశాలు,జనగణన నిర్వచనం, పట్టణ ప్రాంతాల నిర్వచనం, మారిన ప్రమాణాల ప్రకారం పట్టణ పరిస్థితులపై విస్తృత చర్చ జరిగిందన్నారు. దేశంలో ప్రస్తుతం పెరుగుతున్న పట్టణీకరణ, దేశవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన భౌగోళిక మరియు ఆర్థిక మార్పులను పూర్తిగా ప్రతిబింబించలేకపోతున్నదనే అంశం కమిటీలో చర్చించారు. అందువల్ల, జనగణన ప్రమాణాల పునఃసమీక్ష కేవలం గణాంక పరమైన అవసరం మాత్రమే కాకుండా, ఆధునిక వాస్తవాలను ప్రతిబింబించేలా ఉండాలని అది పాలనాపరమైన ఆవశ్యకత అని కూడా కమిటీ సభ్యులు చర్చించారు. ఇది సమతుల అభివృద్ధికి దారితీయడంతో పాటు వేగంగా పట్టణీకరణ చెందుతున్న మన దేశంలో సేవల సమాన పంపిణీకి దోహదం చేస్తుందని కమిటీ సభ్యులు సూచించారు.



## మాల ధారణ ఎన్నో జన్మల పుణ్యఫలం

### తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, అక్టోబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): అయ్యప్ప స్వామి మాలధారణ ఎన్నో జన్మల పుణ్యఫలం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని గణేష్ టెంపుల్ వద్ద నుండి శబరిమల వరకు 120 మంది అయ్యప్పలు నిర్వహించే పాదయాత్ర ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఆలయ పండితుల స్వాగతం, వినాయకుడి దర్శన, పూజ అనంతరం అయ్యప్ప స్వాముల పాదయాత్ర ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. గత 18 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పాదయాత్ర గా శబరిమల కు వెళ్ళి అయ్యప్పస్వామి ని దర్శించుకోవడం జరుగుతుందని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి పాదయాత్ర బృందం సభ్యుడు వెంకటేష్ యాదవ్ జాదవ్ తెలిపారు. పాదయాత్రగా వెళ్లే భక్తులు నవంబర్ 23 వ తేదీ న శబరిమల కు చేరుకుంటారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరికృష్ణ, నాగులు, ఓదెల సత్యనారాయణ, హన్మంతరావు తదితరులు ఉన్నారు.

# సంఘటిత ఉద్యమాలతోనే కార్మికుల హక్కుల సాధన

## కేహెచ్పిఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలో వక్తలు



సికింద్రాబాద్, అక్టోబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): సంఘటిత ఉద్యమాలతోనే కార్మిక హక్కులు సాధించుకుంటామని పలువురు వక్తులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం సుందర విజ్ఞాన కేంద్రంలో కేహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సురుగు ప్రభాకర్, కార్యదర్శి కల్లెం చంద్రశేఖర ప్రసాద్ అధ్యక్షతన కార్మిక హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిర్వహించారు. ఈ సభలకు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హాజరై మాట్లాడారు. శ్రామికుల శ్రమతోనే దేశంలో సంపద ఏర్పడుతుందనీ, అలాంటి శ్రామికులను భూస్వాములు, పెట్టుబడిదారులు దోపిడీ చేస్తున్నారన్నారు. సమస్త సంపద కార్మికుల శ్రమతో తయారవుతున్నప్పటికీ సంపదపై హక్కు ఎందుకు శ్రామికులకు లేదనీ ప్రశ్నించారు. దేశంలో , రాష్ట్రంలో కొన్ని ట్రేడ్ యూనియన్లు శ్రమదోపిడి గురించి కార్మికులకు సోషలిస్టు అవగాహన చెప్పకుండా కేవలం ఆర్థిక డిమాండ్లకే పరిమితమవుతున్నాయన్నారు. కార్మిక హక్కుల పోరాట సంఘం పోరాట పటిమతో శ్రమదోపిడిని నిలువరించాలనీ సూచించారు. తెలంగాణలో భూస్వాముల వ్యాపారస్తులుగా అవతారమెత్తి ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారనీ, అతి తక్కువ వేతనాలు ఇస్తూ పేదలను మోసం చేస్తున్నారన్నారు. కార్మిక సంఘాలు ప్రభుత్వ ఉద్యోగాల కోసం వారి భద్రత కోసం పనిచేయడమే కాదు అట్టడుగు వర్గాల శ్రామికుల కోసం కార్యక్రమం రూపొందించాలన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు మన దేశం అభివృద్ధి చెందిందని చెప్తుండగా దేశం ఆకలి సూచిలో 105 వ స్థానంలో ఉందన్నారు. దేశంలో ఆదాని, అంబానీ కుటుంబాలు అభివృద్ధి అయితే దేశం అభివృద్ధి చెందినట్లు కాదనీ, 375 కుటుంబాల వద్ద దేశ సంపద 90% పోగు అయింది ఇదేనా అభివృద్ధి అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులపై తీవ్రమైన నేరారోపణలు, క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.వారి ఆస్తులు పైపైకి పెరిగితే పేదలకు తినడానికి తిండి కూడా అందుబాటులో ఉండటం లేదన్నారు. దేశ పాలకుల వద్ద పేదరికం, నిరుద్యోగం,ఆకలి పారదోలడానికి ఎలాంటి ప్రణాళికలు లేవు కులం మతం జాతి పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు.

సీనియర్ జర్నలిస్టు కాకర్ల సజయ మాట్లాడుతూ... అసంఘటిత రంగ శ్రామికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి లేబర్ కార్డులు మంజూరు చేయాలన్నారు. వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వైద్య సదుపాయాలు,విద్య, బీమా పథకాలు వర్తింప చేయాలనీ డిమాండ్ చేశారు. మరోవైపు అన్ని రంగాల్లో మహిళలు శ్రమదోపిడికీ గురౌతున్నారన్నారు. పని ప్రదేశాలలో స్త్రీలు లైంగిక అత్యాచారాలు, దాడులకు గురవుతున్నారనీ, కనీసం ఫిర్యాదు చేసే అవకాశం కూడా లేదన్నారు. అసంఘటిత రంగంలోని ఇళ్ళలో పనిచేసే డొమెస్టిక్ వర్కర్స్ సంఘటిత ఉద్యమాలతో గృహ కార్మికుల గుర్తింపు పొందినప్పటికీ హక్కుల సాధన మాత్రం సంఘటిత ఉద్యమాలతోనే సాధ్యమవుతుందనీ చెప్పారు. గిగ్ వర్కర్స్, డొమెస్టిక్ వర్కర్స్, సినిమా కార్మికులు మరింత సంఘటితంగా పోరాడాలని అందుకు కార్మికుల హక్కుల పోరాట సంఘం ముందు వరుసలో ఉండాలన్నారు. సభలో సంస్కృతిక కార్యక్రలు నిర్వహించారు ఈ కార్యక్రమాలు కార్మికులకు ఎంతో నూతనోతేజాన్ని అందించాయి. ఈ కార్యక్రమంలో శ్రామిక మార్గం ఎడిటర్ మోహన్ బైరాగి, సినిమా కార్మికులు వేదిక లారా, మంచాల వెంకటస్వామి, జి.నాగయ్య, ఎనుముల యాదగిరి, పత్తిపాటి లక్ష్మి కాంతమ్మ, కాపల్లి, సుచరిత,సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో సామాజిక న్యాయం కొరవడింది

**నేటి బంద్‌తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి రావాల్సిందే....**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం...**

సికింద్రాబాద్, అక్టోబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): సబ్బండ వర్గాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాధించుకున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అన్నారు. కానీ సాధించుకున్న తెలంగాణలో సామాజిక న్యాయం కొరబడిందని బీసీలకు రావలసిన వాటా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు బడ్జెట్, విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో అవకాశం లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 48% రిజర్వేషన్ల సాధారణ లక్ష్యంగా 18న తెలంగాణ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం బీసీ సంఘాల ప్రతినిధులు రాజ్ కుమార్, రాజు నేత, మణికంఠ ఆధ్వర్యంలో సుమారు 1000 మంది విద్యార్థులతో విద్యానగర్ లో బంద్ కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపు ను అందుకుని ప్రతి పల్లె నుండి రాష్ట్రవ్యాప్తంగా బంద్ బ్రహ్మాండంగా జరగబోతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న రాష్ట్ర బంద్ కు అన్ని వర్గాలు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే అన్ని పార్టీలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు బంద్ కు మద్దతు ఇచ్చాయని తెలిపారు. కని విని ఎరుగని రీతిలో రేపటి బంద్ జరగబోతుందని దీనితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. లేనిపక్షంలో రిజర్వేషన్లపై ఇదే తరహాలో ఉద్యమ కార్యచరణ దేశవ్యాప్తంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుజ్జు సత్యం, టి రాజ్ కుమార్, రాజు నేత, చెరుకు మణికంఠ, అనురాధ గౌడ్, శ్రీధర్, హరీష్, నిఖిల్, వంశీ, భాస్కర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాసన్ ఐ కేర్ ప్రత్యేక దీపావళి సేవా కార్యక్రమం

**టపాసులు పేల్చి కంటి ప్రమాదాలకు గురైన పిల్లలకు ఉచితంగా కంటి చికిత్స...**




సికింద్రాబాద్: అక్టోబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): దీపావళి పండుగ అంటేనే టపాసుల మోత.. అందులోనూ చిన్నారులు, పిల్లలు దీపావళి వేళ వివిధ రకాల టపాసులు పేలుస్తూ సందడిగా జరుపుకుంటారు. అదే సమయంలో జాగ్రత్తలు పాటించని చిన్నారులకు కళ్లలో నిప్పురవ్వలు పడి గాయాలపాలవుతుంటారు. దీపావళి పండుగ నేపథ్యంలో టపాసులు పేల్చే క్రమంలో 15 ఏళ్ల లోపు చిన్నారులకు కళ్లలో నిప్పురవ్వలు పడి గాయాలైతే ఉచితంగా కంటి చికిత్స అందించేందుకు ముందుకొచ్చి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ వాసన్ కంటి ఆస్పత్రి వైద్యులు ఆశిష్ తెలిపారు. ఈనెల 15 నుండి 24 వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చిన్నారులకు చికిత్స అందించినట్లు తెలిపారు. గత ఏడాది దీపావళి పండుగ సందర్భంగా కళ్లలో నిప్పురవ్వలు పడి గాయపడ్డ చిన్నారుల సంఖ్య గణనీయంగా ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మొదటిసారిగా ఇలాంటి ఉచిత కంటి చికిత్స చేస్తున్నామని, చిన్నారులు టపాసులు పేల్చే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. టపాసుల మూలంగా కళ్ళకు ఇబ్బందులు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు కోరారు. పిల్లలు టపాసులు వెలిగించే సమయంలో పెద్దలు తప్పకుండా పిల్లలను గమనిస్తూ ఉండాలని అన్నారు ప్రజలందరూ సురక్షిత దీపావళిని జరుపుకోవాలని వాసన్ ఐ కేర్ వైద్యులు సూచించారు ఈ కార్యక్రమంలో వాసన ఐ కేర్ వైద్యులు మరియు వారి బృందం పాల్గొన్నారు

# కోడెలను సంరక్షించి.. వ్యవసాయానికి వినియోగించాలి

**పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**అర్హతలు ఉన్న వారికే 102 జతల జీవాల పంపిణీ.కలెక్టర్ ఎం. హరిత**



వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి అందించే కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల లో రైతులకు శుక్రవారం కోడెలను ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ విప్ అందజేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా స్వామి వారికి కోడెలను కట్టే సంస్కృతి వేములవాడ రాజ రాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాలలో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల్లో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణానికి అనుమతి ఇచ్చిందని, అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రాజన్నకు కోడె మొక్కులు చెల్లించే భక్తులు పాలు మరిచిన తర్వాత జీవాలను అందజేయాలని విప్ కోరారు.

**కోడెల పంపిణీని పరిశీలించిన కలెక్టర్.**

కలెక్టర్ ఎం హరిత మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు వాటిని వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరిశీలించి కోడెలను పంపిణీ చేశారు. మొత్తం 102 జతల కోడెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ వద్ద అధ్యాపకులు నిరసన

**48మందిని రిజెక్ట్ చేయడం దారుణం**

**సిఏఎస్ ప్రమోషన్లపై ఔటా ఆగ్రహం**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ సిఏఎస్ (క్యారియర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్) ప్రమోషన్లలో విశ్వవిద్యాలయానికి చెందిన 48మంది అధ్యాపకులను ప్రమోషన్స్ ఇవ్వకుండా రిజెక్ట్ చేయడం దారుణమని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓయూలోని మ్యాథమెటిక్స్ బోటనీ, జువాలజీ విభాగాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఔటా అధ్యక్షుడు డాక్టర్ మనోహర్ మాట్లాడారు.. ఇంటర్వ్యూలలో పనితీరు బాగాలేదని చెప్పి అధ్యాపకులను రిజెక్ట్ చేయడం సమంజసం కాదన్నారు. గడచిన 50 ఏళ్లలో ఇలాంటి రిజెక్షన్ ఉదంతం జరగలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తమ అధ్యాపకులు, పరిశోధకులు కూడా ఈ జాబితాలో ఉండటం ఆందోళన కలిగించే విషయం అని పేర్కొన్నారు. అన్ని అర్హతలు ఉన్న అధ్యాపకులకు ప్రమోషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం, ఓయూ వైస్‌చాన్సలర్‌ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సురేందర్ రెడ్డి, ప్రొఫెసర్ వెంకట్ దాస్, ప్రొఫెసర్ రమేష్ బాబు, ప్రసర్ నాథనియెల్, డా. అరవింద్, ప్రొఫెసర్ శశికళ, డా. అపర్ణ, ప్రొఫెసర్ గంగాధర్, ప్రొఫెసర్ రామచందర్, ప్రొఫెసర్ కమలాకర్ పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ బంద్ కు సంపూర్ణ మద్దతు ఎమ్మెల్యే ముఠా గోపాల్

సికింద్రాబాద్, అక్టోబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం తలపెట్టిన నేటి బీసీ రిజర్వేషన్ బంద్ కు (అక్టోబర్ 18న) బిఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, అదేవిధంగా అన్ని వర్గాల ప్రజానీకం విద్యా, వ్యాపార సంస్థలు అన్ని కూడా బంద్ కు మద్దతు కలపాలని ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్,ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, బిఆర్ఎస్ పార్టీ అశోక్ నగర్ కార్యాలయంలో శు క్రవారం స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జై సింహ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశాలు దక్కాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో రాజకీయ, సామాజిక అంశాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగే పరిస్థితులు నెలకొంటాయని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బిజెపిలు దోబూచులాడుతున్నాయని ఆరోపించారు.రాజ్యాంగబద్ధంగా అమలు చేయాల్సిందేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మీడియా ఇంచార్జ్ ముచకుర్తి ప్రభాకర్, డివిజన్ అధ్యక్షుడు రాకేష్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.



## బిసి బంద్‌కు ఆటో జేఏసీ మద్దతు.....

**ఆర్. కృష్ణయ్యను కలిసి మద్దతు ప్రకటించిన ఆటో జేఏసీ ప్రతినిధులు....**

**విద్యానగర్ నుండి ఆటో ర్యాలీ....**

సికింద్రాబాద్, అక్టోబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ 18న (నేడు) తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సబ్బండ వర్గాల నుండి మద్దతు లభిస్తుంది. అందులో భాగంగా ఆటో జేఏసీ బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం విద్యానగర్లోని బీసీ భవన్ వద్ద ఆటో యూనియన్ జేఏసీ శ్రీనివాస్ నేతృత్వంలో ఆటో జేఏసీ ప్రతినిధులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను కలిసి మద్దతు ప్రకటించారు. అనంతరం నేటి బంద్ కు మద్దతుగా జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆటో ర్యాలీని ఆర్ కృష్ణయ్య ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం లాగానే బీసీ ఉద్యమానికి సబ్బండ వర్గాల మద్దతు లభిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి ఎట్లయితే జేఏసీలుగా ఏర్పడ్డాయో... అదే తరహాలో జేఏసీలుగా ఏర్పడి బీసీ ఉద్యమం ఎగిసిపడడం ఖాయమన్నారు. బిసి ఉద్యమానికి వస్తున్న ఆదరణ వల్ల రిజర్వేషన్లను ఎవరు కూడా ఆపలేరని... విదిలేని పరిస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల కల్పించే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బంద్ కు గ్రామస్థాయి నుండి ఎక్కడికక్కడ బీసీలు నేతృత్వం వహించి విజయవంతం చేయాలని కోరారు. పూర్తిస్థాయిలో బందు చేపట్టాలని అప్పుడే దేశ చరిత్రలో బీసీ ఉద్యమం ఒక మైలు రాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి రాజ్ కుమార్, ఓయూ జేఏసీ రాజు నేత, మణికంఠ, ఆటో యూనియన్ సభ్యులు శ్రీనివాస్, రామకృష్ణ, జాంగిర్, మల్లేష్, మహేష్, వెంకటేష్ గౌడ్, రాజేష్, రాము, సంతు, రామస్వామి, నిఖిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ ప్రయోజనాల చెల్లింపులో జాప్యంపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన

### - రేవా జిల్లా అధ్యక్షుడు మల్లారపు పురుషోత్తం



వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 17.: రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనములు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మల్లారపు పురుషోత్తం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవా రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేసి అనంతరం జిల్లా కలెక్టర్ ఏవో రామ్ రెడ్డి గారికివిజ్ఞాపన పత్రం అందజేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా రేవా అధ్యక్షులు మాట్లాడుతూ 18 నెలలు గడిచిన ఇంతవరకు ఉద్యోగులకు రావలసిన బకాయిలు జిపిఎఫ్, జిఐఎస్, ఫైనల్ లీవ్ ఎంకష్మెంట్, గ్రాచుటీ, మొదలగునవి అందలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత రావలసిన ప్రయోజనాలు వెంటనే రాక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు రాష్ట్రంలో ప్రయోజనలు రాక ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలై, ఇల్లు కట్టుకొని బ్యాంకు ఇన్స్టాల్మెంట్ చెల్లించలేక మానసిక ఆవేదనతో గుండెపోటుతో మరణించిన వారు ఉన్నారని తెలియజేశారు. ఇటీవల బెనిఫిట్స్ రాక మానసిక ఆవేదనతో మరణించిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి వెంటనే వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేశారు కావున ప్రభుత్వం పెన్షనర్స్ కు రావాల్సిన బకాయిలను ఏక మొత్తంలో చెల్లించాలని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశిలా ప్రభాకర్ , ఉమ్మడి జిల్లా కోశాధికారి కనపర్తి దివాకర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రాములు రేవా సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ధ్యావన పెల్లి పరమేష్, కోశాధికారి పిల్లి ధర్మయ్య, ఉపాధ్యక్షులు వంగ సుధాకర్, జనపాల వెంకటయ్య, కార్యదర్శులు మద్దికుంట లక్ష్మణ్, ఎస్సార్ వెంకటేశ్వర్లు,బి తిరుపతి, రేవా సిరిసిల్ల జిల్లాసభ్యులు మామిడిపల్లి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, సానరవీందర్, ఎం. ప్రభాకర్ కుబేర స్వామి, రెహమాన్ , సాదత్ అలీ, సయ్యద్ మహబూబ్, ప్రకాష్ రావు, గోవిందరావు, అంజయ్య, గాజుల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.




## 18న తెలంగాణ బంద్‌కు బీసీ సంఘాల పిలుపు

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీసీ సంఘాల పెద్దలు 42 శాతం రిజర్వేషన్ రాజకీయంగా ఇవ్వాలని, 18న ఇచ్చిన తెలంగాణ బంధు కు జిల్లా కాంగ్రెస్ పక్షాన మద్దతు ఇస్తున్నామని, తెలిపిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆది శ్రీనివాస్.. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాట కోసం బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ కోసం కృషి చేసినం. అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసుకుని కేంద్రానికి పంపడం జరిగింది. కాంగ్రెస్ కృత నిశ్చయంతో ముందుకు పోతున్న తరుణంలో హై కోర్ట్ స్టే రావడం జరిగింది. ప్రజలను మేల్కొలిపే విధంగా బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు సంఘీభావం తెలిపారు. బంద్ కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందగా సహకరించాలి.కోర్టులో న్యాయపరంగా కొట్లాడుతాం న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుతున్నాం మాకు పూర్తి ఆశాభావం ఉంది. బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం వద్దకు బిల్లులు వెళితే 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు ఎందుకు ఒప్పించడం లేదు. బీసీలకు నోటి కాడికి వచ్చిన బుక్కను లాక్కోవద్దని బిజెపి నాయకులను కోరుతున్నా, రాజ్యాంగంలో 50 శాతం క్యాబ్ ఎక్కడా లేదు. కోర్టులో సవాలు చేసిన వారు జీఓ 9 జీవోను సవాల్ చేశారు కానీ చట్టాన్ని కాదు. బీసీ రిజర్వేషన్ల కోసం చిత్త శుద్ధి తో మేం ముందుకు పోతున్నాం బిజెపి నాయకులు కూడా ఆలోచన చేయాలి.

18న జరిగే బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలి, అని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు పర్ష హనుమాన్లు, బొప్ప దేవయ్య, గోనె ఎల్లప్ప, కాంగ్రెస్ నాయకులు, చొప్పదండి ప్రకాష్, సంగీత శ్రీనివాస్, సుర దేవరాజు, మంగ కిరణ్, మేకల కమలాకర్, బీసీ నేతలు, పాలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## బీసీ సంఘాల బంద్‌కు ట్రస్మా సంపూర్ణ మద్దతు

### మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు అబ్దుల్ అజిత్

రామకృష్ణాపూర్ అక్టోబర్ 17 (వాయిస్ టుడే): బీసీలు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఈ నెల 18న బీసీ సంఘం నాయకులు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు ట్రస్మా మంచిర్యాల జిల్లా తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని జిల్లా ట్రస్మా అధ్యక్షుడు అబ్దుల్ అజిత్ వెల్లడించారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ట్రస్మా కార్యవర్గ సభ్యులతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగంగా, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే కు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ ,జేఏసీల సంఘాల పిలుపుమేరకు ప్రైవేట్ విద్యాసంస్థలు పాల్గొని బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, జనరల్ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి, కోశాధికారి రామకృష్ణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, ట్రస్మా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## భీమన్న గుట్ట భూములు కాపాడాలి

నిర్మల్ ప్రతినిధిఅక్టోబర్ 17 (వాయిస్ టుడే) అక్టోబర్ 17 : భీమన్న గుట్ట ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ముదిరాజ్లకు కేటాయించిన స్థలాన్ని వారికే అప్పగించి న్యాయం చేయాలని కోరుతూ ముదిరాజ్ కులస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.

ఎన్నో ఏళ్లుగా పండ్ల చెట్ల పెంపకం ద్వారా ముదిరాజ్ కులస్తులకు జీవనోపాధి కల్పిస్తున్న భీమన్న గుట్ట ప్రాంతం నేడు ఆక్రమణలకు గురవుతుందని ముదిరాజ్ కుల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ముదిరాజ్ కులస్తులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల నాయకులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ చేసిన స్థానిక శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 17: కుంటాల మండల కేంద్రంలో రైతు వేదిక నందు లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే అన్నారు. ఆయన మండలంలోని ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి కేంద్రం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అయన పేర్కొన్నారు.




## కాశి అయోధ్య బస్ సర్వీసులు

నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 17 (వాయిస్ టుడే) : నిర్మల్ నుండి కాశీ –అయోధ్యకు బస్సు ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం,కాశీ ( వారణాసి ) అయోధ్యకు ఈ నెల 27వ తేదీ సోమవారం బస్సు ప్రారంభిస్తున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.27 వ తేదీ మధ్యాహ్నం 1 గం!! కు నిర్మల్ నుండి బయలుదేరి తెల్లవారు 28 వ తేదీన ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం లో పవిత్ర స్నానం ఆచారించి మధ్యాహ్నం 2 గం!! లకు కాశీ ( వారణాసి ) చేరుకుంటుంది. ఆ రోజు రాత్రి కాశీ లోనే బస్సు ఉంటుంది.భక్తులు కాశీ విశ్వనాథ టెంపుల్, విశాలక్షి టెంపుల్,అన్నపూర్ణ టెంపుల్, గంగా హారతి అన్ని ఘాట్ లు దర్శించుకున్న తర్వాత 29 వ తేదీ మధ్యహ్నమ్ 3 గం!!కు అయోధ్యకు చేరుకుంటుంది. అక్కడ బాల రాముని దర్శనం అయోధ్యలో వివిధ దేవాలయాలు దర్శించుకొని రాత్రి అయోధ్య నుండి బయలు దేరి 30 వ తేదీ రాత్రి నిర్మల్ చేరుకుంటుంది.ఒకరికి రూ!! 6400/– ఉంటుందని భోజన వసతి ఖర్చులు ప్రయాణికులే భరించాలని, బుకింగ్ కొరకు నిర్మల్ బస్టాండ్ నందు కాని మా అధికారిక వెబ్ సైట్ tgsrtcbus.in సర్విస్ నంబర్ 99999 లో కాని టికెట్ బుక్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9959226003, 83280 21517, 7382842582 లో సంప్రదించాలని ఆయన తెలిపారు.ఈ సౌకర్యాన్ని నిర్మల్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.

## ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు






ముదిగొండ మండలం అక్టోబర్ 17 వాయిస్ టుడే : మేరా యువభారత్ ఖమ్మం మరియు ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల అకౌంటెంట్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్ సహకారంతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిగొండ మండల తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ పాల్గొన్నారు. యువతీ యువకులు మూడు రకాల క్రీడా పోటీలు కబడ్డీ, షటిల్, రన్నింగ్, తగ్గ ఫర్ క్రీడా పోటీలో 160 మంది యువతి యువకులు పాల్గొనడం జరిగింది.యువతకు మరియు మానసిక ప్రశాంతత కోసం క్రీడా పోటీలు కూడా మంచి ఆరోగ్యం మరియు జ్ఞాపకశక్తి ఉంటుందని ప్రతిరోజు కొంత సమయం క్రీడా పోటీలకి ప్రాధాన్యం ఇవ్వాలని తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ తెలిపారు.అనంతరం గెలుపొందిన విజేతలకు ఏఎస్ఐ అబ్దుల్ కలీక్ ట్రోఫీలు , సర్టిఫికెట్స్ మెడల్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమల్ల పాపయ్య కానిస్టేబుల్ అంజయ్య, పి.టి యూనిస్ కళాశాల ప్రిన్సిపాల్ కే.గురవయ్య , ఎమ్.సతీష్ రెడ్డి, డి.రమణ కళాశాల అధ్యాపకులు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమో రామచంద్ర అన్నం తిందామంటే ఉడకని ఆహార పదార్థాలు

### ఉడకని ఆహార పదార్థాలు పెట్టి వినియోగదారుల అనారోగ్యానికి గురవుతున్న రాఘవేంద్ర హోటల్

### పన్నీరులో చికెన్ ముక్క వెజ్ ప్రియులకు షాక్



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 18 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని ఎస్ పోతారం గ్రామంలో ఉన్న రాఘవేంద్ర హోటల్లో అటువైపుగా వెళ్తున్న కొంతమంది హోటల్ ఉందని అన్నం తిందామని అనుకున్న క్రమంలో అదే తడవుగా హోటల్ కి వెళ్లి బిర్యానీ ఆర్డర్ చేశారు అయితే హోటల్ నిర్వాహకులు బిర్యానీ అయితే తెచ్చించారు కానీ అందులో చికెన్ ఉడకలేదు విపరీతమైన మసాలాలు తెచ్చిపెట్టారుఉడకని చికెన్ ఎందుకు తెచ్చారు అని అడిగితే సమాధానం లేదు అంతేకాకుండా ఇంకొక వినియోగదారుడు పన్నీరు బిర్యానీ ఆర్డర్ చెప్పగా అందులో చికెన్ ముక్క వచ్చింది. ఇదేమిటి అంటే సమాధానం లేదు ఆహార పదార్థాల నాణ్యత పై పట్టింపే లేదు దాదాపు చాలా హోటలలో చికెన్ మటన్ ఇలాంటి పదార్థాలను రెండు మూడు రోజులు ఫ్రిజ్లో పెట్టిన తర్వాత హోటలలో వండుతున్నారు మరి ఇదంతా జరుగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు ఏం చేస్తున్నట్టు అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు అయితే హోటల్ పై తనిఖీలు చేయడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు అంతేకాకుండా ఎలాంటి పర్మిషన్ లేకుండా రాఘవేంద్ర హోటల్లో మద్యం సిట్టింగ్ రెస్టారెంట్ నడిపిస్తున్నారు విపరీతంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు మరి దీనిపై ఎక్సైజ్ అధికారులు కూడా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు కుళ్ళిపోయిన మాంసం మరియు ఉడకని మాంసం ఇతర ఆహార పదార్థాలు ప్రజలు ఎత్తిన పెట్టి ప్రజల అనారోగ్యానికి గురవుతున్న హోటల్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇది ఒక్క రాఘవేంద్ర హోటల్ కాకుండా దాదాపు హుస్నాబాద్ పట్టణంలో ఉన్న అన్ని హోటలలో అన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఇదే తంతు కొనసాగుతుంది అంతేకాకుండా వీరికి జీఎస్టీ ఉండదు పర్మిషన్ ఉండదు వంట చేసేవారికి చేతికి గ్లౌజులు ఉండవు నెత్తికి హ్యాండ్ క్యాప్ ఉండదు మరియు కల్తీ ఆహార పదార్థాలతో వంటచేసి ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నారు ఇకనైనా అధికారులు మేలుకొని హుస్నాబాద్ చుట్టుపక్కల పట్టణంలోని హోటలను ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను తనిఖీ చేసి ప్రజలకు నాణ్యమైన ఆహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు ఇకనైనా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.



## సోషల్ మీడియాలో మంత్రిపై ఇస్తానుసారంగా పోస్టులు పెట్టిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

### ఎస్సై లక్ష్మారెడ్డికి ఫిర్యాదు అందించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 18 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు రాష్ట్ర బీసీ రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను టీఆర్ఎస్ లీడర్ చింతల గీతారెడ్డి తన యొక్క ఇంస్టాగ్రామ్ ఐడి లో తన ఇష్టానుసారంగా మంత్రి చనిపోయారని దుష్ప్రచారం చేస్తున్నారని ఇలాంటి వ్యక్తులు సోషల్ మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈరోజు ఈరోజు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నవేని విద్యాసాగర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎస్సైకి ఫిర్యాదు చేయడం జరిగింది. మంత్రిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన గీతారెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆమెపై కేసు నమోదు చేయాలని మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోచవేని శ్రీశైలం యాదవ్ మరియు కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండపర్తి నగేష్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అఖిల్ గౌడ్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ హరీష్ కాంగ్రెస్ నాయకులు పున్న రమేష్ ఈశ్వర్ ప్రశాంత్ అనిల్ సతీష్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్‌ను విజయవంతం చేద్దాం

**కాంగ్రెస్,బి ఆర్ ఎస్, సిపిఐ, బీజేపీ, బి ఎస్ పి మరియు కుల సంఘాల పిలుపు**



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 18 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో తేది 17.10.2025 శుక్రవారం రోజున హుస్నాబాద్ పట్టణం లోని రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో అన్ని రాజకీయ పార్టీల ఐక్య సమావేశం జరిగింది. ఈ సమావేశం బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ ఐక్యవేదిక కోఆర్డినేటర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్, సిపిఐ, బీజేపీ, బి ఎస్ పి పార్టీ మరియు కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. 42%బీసీ రిజర్వేషన్ సాధించడానికి బీసీ జేఏసీ తలపెట్టిన రేపటి తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని అన్ని పార్టీల ప్రతినిధులు పిలుపు నిచ్చారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంఘాలు, చిరు వ్యాపారులు, హొటల్స్, పెట్రోల్ బంకులు, కిరాణా, వర్తక సంఘాలు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు టీ స్టాల్లు సంపూర్ణము గా బంద్ చేయాలన్నారు. మనమెంతో మనకంతా వాటాకై ప్రతి బీసీ బిడ్డ రోడ్ల పైకి వచ్చి నిరసనగా బంద్ లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.బీసీ లందరు పార్టీల కతీతంగా ఏక తాటిపైకి రావాలన్నారు.బంద్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో జరిగే ఈ బంద్ ను విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోలిశెట్టి శివయ్య, చిత్తారి రవీందర్, %ఎం%. హాసన్, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు, కోమటి సత్యనారాయణ,చిత్తారి పద్మ, బి ఆర్ ఎస్ నాయకులు ఆకుల వెంకన్న,బి ఎస్ పి హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బి ఆర్ ఎస్ హుస్నాబాద్ టౌన్ అధ్యక్షులు Md. అన్వర్,ఇంద్రాల సారయ్య, బొల్లి శ్రీనివాస్,బాషవేణి రాజయ్య జేఏసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సారయ్య, మెతుకు కొమురయ్య సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, అయిలేని మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోడం ప్రభాకర్,వడ్డేపల్లి వెంకట రమణ,పున్న సది, పెరుమాండ్ల నర్సాగౌడ్, మైదం శెట్టి వీరన్న, గంపల శ్రీనివాస్, పచ్చిమట్ల శ్రీకాంత్, అలువోజు రవీందర్, కేశవేణి రమేష్, గట్టు రాములు, లావుడ్య కైలు నాయక్, బైరి శ్రీనివాస్, బీజేపీ నాయకులు వరయోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, బోడిగే వెంకటేష్, బట్టలవర్తక సంఘం అధ్యక్షులు బూర్ల రాజయ్య, ముదిరాజ్ సంఘం భాద్యులు రాగుల శ్రీనివాస్, రజక సంఘం అధ్యక్షులు పున్న సారయ్య, మేదరి సంఘం అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్, వివిధ కుల సంఘాల బాధ్యులు ముత్తోజు కుమారస్వామి,పారుపల్లి రవికుమార్ పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి గాయత్రి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చేవెళ్ల...అక్టోబర్ 17(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గాయత్రి హాస్పిటల్స్ వారి డా. శ్రీనివాస్ రెడ్డి, డా. అపర్ణ ల ఆధ్వర్యంలో శుక్రవారం సింగాపురం వార్డులో ఉచిత వైద్య శిబిరం జరిగింది. కాలనీవాసులకు ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు చేశారు. అనంతరం వారికి రిపోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అశోక్ ఉన్నారు.




## గురుకుల పాఠశాలను సందర్శించిన జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు సునీల్ కుమార్

**వివేక్ కుటుంబ సభ్యుల వివరణను మరియు పాఠశాల సిబ్బందిని వివరణ అడిగిన కమిషన్**

**వివేకున్యాయం జరిగేలా చూస్తామని వారం రోజుల్లోగా వివరాలు వెల్లడిస్తామని హామీ**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 18 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సనాదుల వివేక్ ఈ నెల 7న పాఠశాల ఆవరణలో అనుమానాస్పదంగా మృతి చెందగా, శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు మరియు సభ్యులు పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘటనపై జిల్లా కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) తొ కలిసి ఏసీపీ సంబంధిత అధికారులు మరియు బాధిత తల్లితండ్రులను, తరగతి విద్యార్థులను విచారించారు. అనంతరం ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు మీడియాతో మాట్లాడుతూ, విచారణ నడుస్తుందని, పూర్తి నివేదిక ఇవ్వడానికి ఒక నెల రోజుల సమయం పడుతుందని, అదేవిధంగా సంఘటన స్థలాన్ని కలెక్టర్, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని, అదేవిధంగా అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, విచారణ అనంతరం దోషులను నిర్ధారించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి పలు ఆదేశాలను జారీ చేశామని, తీసుకునే చర్యలను గురించి వారంలోగా తెలియజేస్తామని తెలిపారు. అలాగే ఎక్కడైన లోటుపాట్లు ఉంటే తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హుస్నాబాద్ ఆర్డీవో, డీఎస్పీ, మెడికల్ సూపరింటెండెంట్, విద్యాలయ ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## శబరిమలై సన్నిధానానికి పాదయాత్రగా బయలుదేరిన శంకర్ పల్లి అయ్యప్ప స్వామి మాలధారులు

చేవెళ్ల...అక్టోబర్ 17 (వాయిస్ టుడే)శంకర్ పల్లి పట్టణం నుండి శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానం వరకు పాదయాత్రగా పట్టణానికి చెందిన 20మందిఅయ్యప్ప మాలధార భక్తులు బయలుదేరారు. శంకర్ పల్లి విఠలేశ్వర ఆంజనేయ దేవాలయం నుండి శోభాయాత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వరకు నిర్వహించారు. గురు స్వాములు దండు మోహన్ తదితరులు వీరికి అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వీడ్కోలు పలికారు. ఈ పాదయాత్రలో విక్రాంత్,భారత్ రెడ్డి ,సోను స్వామి, బాబి స్వామి, బొబ్బి స్వామి, భాస్కర్ రెడ్డి, శ్రీకర్ స్వామి తదితర అయ్యప్ప మాలధార స్వాములు శబరిమల సన్నిధానంకు తరలి వెళ్లారు.




## శంకర్ పల్లి రేవతి హై స్కూల్‌లో దీపావళి సంబరాలు

చేవెళ్ల...అక్టోబర్ 17(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్ లో శుక్రవారం దీపావళి, ఎల్లో కలర్ డే సంబరాలు కరెస్పాండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పాఠశాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపల్ విజయ్ శేఖర్, ఇన్చార్జ్ అర్చన, ఉన్నారు.



## ఆర్‌ఎస్‌ఎస్ 100 ఏళ్ల వేడుకల్లో చేవెళ్లలో స్వయంసేవకుల పథసంచలనం

చేవెళ్ల...అక్టోబర్ 17(వాయిస్ టుడే): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపన 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చేవెళ్ల ఖండ ఆధ్వర్యంలో పథసంచలనం (రూట్ మార్చ్) నిర్వహించనున్నట్లు చేవెళ్ళ ఖండ సంఘచాలక్ బిళ్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు. ఈనెల 19వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు చేవెళ్ల రచ్చబండ నుంచి ప్రారంభమయ్యే పథసంచలనం పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి వివేకానంద కాలేజీ వద్ద ముగుస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కాలేజీ ప్రాంగణంలో సభ నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం పాల్గొననున్నారని తెలిపారు. స్వయంసేవకులు పూర్తి ఆర్ఎస్ఎస్ దుస్తులతో హాజరవ్వాలని, అలాగే హిందూ బంధువులు, మాతృమూర్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిళ్లపాటి కృష్ణారెడ్డి కోరారు.



## జిల్లా వ్యాప్తంగా ఏక కాలంలో ఆకస్మికంగా పాన్ షాపుల్లో పోలీసుల తనిఖీలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 17బీ చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో పాన్ షాపుల్లో తనిఖీలు నిర్వహించిన పోలీస్ అధికారులు శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం అవగాహనా కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పాన్ షాపుల్లో పోలీస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.నిషేదిత గంజాయితో పాటు ఇతర మత్తు పదార్ధాలను నిర్మూలనే లక్ష్యంగా నిత్యం ఇలాంటి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు భద్రాచలం సబ్ డివిజన్ల వారీగా డిఎస్పీల ఆధ్వర్యంలో పోలీస్ జాగిలాల సహాయంతో ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఇప్పటికే గుర్తించిన గంజాయి హాట్ స్పాట్ నందు కూడా ఇట్టి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు.ఎవరైనా నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్ధాలను విక్రయించడం గానీ,రవాణా చేయడం గానీ,సేవించడం గానీ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదే విధంగా వీటితో పాటు ఇతర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ,డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.మన జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలు కూడా సమాచారం అందించి సహకారం అందజేయాలని కోరారు.

## టేబుల్ టెన్నిస్ పోటీలకు శ్రీకారం

**విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలి**

**డివైఎస్ఓ అక్కపాక సురేష్**

**ఎ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, ఎంఈఓ రాజయ్య**



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-17 వాయిస్ టుడే: విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని పెద్దపల్లి జిల్లా డివైస్ ఓ అక్కపాక సురేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,ఎంఈఓ రాజయ్య అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పాఠశాల నుంచి వంద మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పేట కార్యదర్శి దాసరి రమేష్,ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీ వ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, వ్యాయామ ఉపాధ్యాయులు పిడి ప్రణయ్, వెంకటేష్, సత్యం, శివ, స్వప్న, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



## మర్యాదపూర్వకంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసినా మోత్కపల్లి పెద్దతండ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 18 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేటమండలంలోని మోత్కుల పల్లె పెద్ద తండా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా మంత్రి పొన్న ప్రభాకర్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగులోతు రాంబాబు నాయక్ మాట్లాడుతూ ఈరోజున బిసి రవాణా సంక్షేమ శాఖ మాత్యులు పొన్న ప్రభాకర్ ను మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో 30 లక్షలు రూపాయలతో కల్వర్టు మంజూరు మరియు 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు అంతేకాకుండా 5 లక్షల రూపాయలతో సీసీ డ్రైనేజ్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు మోత్కులపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు తండావాసులు అందరి తరపున ధన్యవాదాలు తెలుపుతూ తండావాసులు ఎప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్కు రుణపడి ఉన్నారని ఇలాగే అభివృద్ధి కార్యక్రమాలను చేసి మోత్కులపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగులోతు రాంబాబు నాయక్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జమ్మలాల్ నాయక్ మాజీ ఉప సర్పంచ్ తిరుపతి నాయక్ కాంగ్రెస్ నాయకులు నరసింహ నాయక్ మరియు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన అడ్మినిస్ట్రేటివ్ సంధ్య

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-17వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ బి సంధ్య సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించడం జరిగింది. వారికి మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం లో పలు అంశాలపై కమిషనర్ తో చర్చించి ఎనిమిదవ వార్డు మార్కండేయ కాలనీ లోని డంపింగ్ యార్డు ను పరిశీలించి ,బయోమైనింగ్ కోసం కావల్సిన ఏర్పాట్లను త్వరితగతిన ఇట్టి పనిని అప్పగించిన ఏజెన్సీ సాగర్ మోటార్స్ లిమిటెడ్ వారి ద్వారా పనులు వేగవంతం చేయాలని, అందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు ఆదేశించనైనది. ఇందులో భాగంగా నూతన డంపింగ్ యార్డ్ స్థలం ఏర్పాటు కొరకు కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, మేనేజర్ అలీమొద్దీన్,ఎంఏఈ రాజ్ కుమార్,ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



